బిజినెస్ వార్తలు,
ఆర్థిక సందేహాల నివృత్తికై
సిరి
www.eenadusiri.net

# ఈనాడు

మీ బంగారు ఆభరణాలపై తక్షణమే రుణం
నెలకు వడ్డీ కేవలం 95 పైసలు మాత్రమే
ప్రతి గ్రాముపై అత్యధిక ఋణం
SPEEDY GOLD LOAN
SHRIRAM City
MONEY WHEN YOU NEED IT MOST
040-30915112 SCUF GOLD to 54999 MISSED CALL 044-30123479

కరీంనగర్ 2-8-2019 శుక్రవారం సిటీ సంపుటి 45 సంచిక 354
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 6-50. పేజీలు 14+16 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

# త్వరలో తేల్చేద్దాం

## విభజన సమస్యలపై ఉమ్మడి సమావేశం

- సంపూర్ణ పరిష్కారమే లక్ష్యం • మూడో వారంలో నిర్వహణ
- కృష్ణాకు గోదావరి జలాలపై కార్యాచరణ • కేసీఆర్, జగన్ భేటీలో నిర్ణయం
- మూడు గంటల పాటు ప్రగతిభవన్‌లో సమావేశం • కేంద్రం వైఖరిపై అసంతృప్తి

ఈనాడు - హైదరాబాద్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య విభజన సమస్యలన్నింటిని పరిష్కరించుకునే దిశగా ఈనెల మూడో వారంలో మరోసారి ముఖ్యమంత్రుల స్థాయి సమావేశం జరగనుంది. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిలు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. జగన్ గురువారం ప్రగతి భవన్‌లో కేసీఆర్‌ను కలిశారు. దాదాపు మూడుగంటల పాటు వీరి సమావేశం జరిగింది. ఏపీ పునర్విభజన చట్టం అమలు, పరిపాలన, కేంద్ర ప్రభుత్వ వైఖరి, ఇతర అంశాలపై వారు ముఖాముఖిగా చర్చించారు. విభజన అంశాల పరిష్కారానికి ముందడుగు పడిందని, వీటిని సత్వరమే పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు తెలిసింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం అనంతరం రెండు రాష్ట్రాల మధ్య మళ్లీ చర్చలు ప్రారంభించాలనుకున్నారు. ఇప్పటికే అధికార్ల స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధమైనందున ముఖ్యమంత్రుల సమావేశంలో వాటికి ఆమోదం తెలపాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈసారి సమావేశానికి ఏపీకి రావాలని జగన్ ఆహ్వానించగా... దానికి కేసీఆర్ అంగీకరించారు.

### పాలనానుభవం ఎలా ఉంది?

ముఖ్యమంత్రిగా రెండు నెలల పాలనానుభవం ఎలా ఉంది అని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా జగన్‌ను ప్రశ్నించారు. దీనిపై జగన్ తన అనుభవాలను వివరించినట్లు తెలిసింది. మంత్రిమండలి కూర్పు, బడ్జెట్ రూపకల్పన, శాసనసభ సమావేశాల గురించి వివరించారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల అమలుకు వీలుగా బడ్జెట్ రూపకల్పన చేశామని, పింఛన్ల పెంపు సహా కీలక ...మిగతా 2లో


ప్రగతిభవన్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న సీఎం కేసీఆర్. పక్కన ఎంపీ సంతోష్‌కుమార్


వడోదరాలోని ఓ ఇంట్లోకి వచ్చిన మొసలిని బంధిస్తున్న అటవీ శాఖ సిబ్బంది

## వడోదరాలో వర్ష బీభత్సం

- ఒక్కరోజులో 50 సెం.మీ. వర్షం • అయిదుగురి మృతి 6లో

# మలి సంధ్యకు టీయాప్ తోడు

- మొబైల్‌లో ఫొటోనే జీవన ధ్రువీకరణ పత్రం
- పదవీ విరమణ చోటుకు వెళ్లనక్కరలేదు
- లక్షలమంది పింఛనుదారులకు ఊరట



ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి.. పదవీ విరమణ చెంది పింఛన్ అందుకుంటున్న వారికి శుభవార్త. వీరికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన టీయాప్ వరం కానుంది. ప్రస్తుతం ఈ యాప్‌ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. త్వరలో అందరికీ అందుబాటులోకి తేనుంది. రాష్ట్రంలో 4 లక్షల మంది వరకు పింఛన్‌దారులున్నట్లు సమాచారం. వారంతా ఏటా తాము జీవించే ఉన్నామంటూ నిర్ధారణ ధ్రువపత్రం ఇవ్వాలి. దీనికి ఇటీవల ఒక వెసులుబాటు లభించింది. ...మిగతా 2లో

### వైద్య విద్యార్థిని పట్ల అనుచిత ప్రవర్తన..

## కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

14లో



## సిద్ధార్థ మరణం వెనుక మర్మమేంటి?

14లో



## శ్రీశైలంలో పెరుగుతున్న జలమట్టం

3లో

### దిల్లీ వాసులకు ఉచిత విద్యుత్



200 యూనిట్ల వరకు ఛార్జీలు లేవు

201-400 యూనిట్లకు 50 శాతం రాయితీ

ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వరం 2లో

### సౌర కుటుంబం ఆవల ఆవాసయోగ్య గ్రహం!



తొలిసారిగా గుర్తించిన నాసా ఉపగ్రహం

ద్రవరూప నీరు ఉండే అవకాశాలున్నట్లు వెల్లడి 2లో

### ఉగ్ర 'మొగ్గ' తుంచివేత!



ఒసామా బిన్ లాడెన్ కుమారుడు హమ్జా హతం

ప్రపంచ జిహాదీ ఉద్యమానికి నాయకత్వం వహించాలన్న పన్నాగం భగ్నం 6లో

# ప్రమాణాలు పెరగాలి

| 2030 నాటికి హైదరాబాద్ జనాభా 1.28 కోట్లు | నివాసయోగ్య నగరాల జాబితాలో ప్రస్తుత స్థానం 143 | 50వ స్థానానికి చేరుకోవడానికి యోగ్యత | దృష్టిపెట్టాల్సిన అంశాలపై జేఎల్ఎల్ నివేదిక |
|---|---|---|---|

ఈనాడు - హైదరాబాద్

రాజధానికి వలసలు సాధారణం. హైదరాబాద్ నగర జనాభా 2030 నాటికి 1.28 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఏటా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా.. మౌలిక వసతుల కొరత వేధిస్తూనే ఉంది. నగరం నివాస యోగ్యంగా ఉండాలంటే ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రమాణాలు ఉన్నాయి. మెరుగైన రవాణా సౌకర్యాలు, ఆరోగ్యం, పచ్చదనం, విద్యాసంస్థలు, వినోదం, చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలు, పరిపాలన, శాంతిభద్రతలు ముఖ్యం. ఈ అంశాల ఆధారంగా అంతర్జాతీయ మానవ వనరుల సలహా సంస్థ మెర్సర్స్ ఈ ఏడాది ప్రకటించిన ప్రపంచవ్యాప్త నివాస యోగ్య నగరాల జాబితాలో హైదరాబాద్ 143వ స్థానంలో నిలిచింది. 50వ స్థానానికి చేరుకునే యోగ్యత భాగ్యనగరానికి ఉందని.. ఇందుకు కొన్ని అంశాలపై తక్షణం దృష్టిపెట్టాల్సి ఉందని ప్రముఖ స్థిరాస్తి సలహా



సంస్థ జేఎల్ఎల్ హైదరాబాద్‌పై రూపొందించిన తాజా నివేదికలో పేర్కొంది. భవిష్యత్తు అవసరాలను వెల్లడించింది. 2030 నాటికి హైదరాబాద్ నగరానికి కావాల్సిన సోషల్ ఇన్‌ఫ్రా (ఆసుపత్రులు, పాఠశాలలు, సాంస్కృతిక, వినోద, పర్యాటక కేంద్రాలు, క్రీడా మైదానాలు, పార్కులు..) నివేదికలో ఆ సంస్థ పేర్కొన్న అంశాలివీ..

### తక్షణ సిఫార్సులు

- జనసమ్మర్ద ప్రాంతాల్లో తక్షణం పార్కులు, క్రీడా మైదానాలు ...మిగతా 2లో

#### ఆసుపత్రులు

- కొత్తగా అవసరం: 51
- పడకలు: 25,500
- ఏర్పాటుకు అవసరమైన నిర్మాణ స్థలం: 3.06 కోట్ల చదరపు అడుగులు
- ముఖ్యంగా తూర్పు, ఉత్తర హైదరాబాద్‌లో వీటి అవసరం ఉంది

#### పాఠశాలలు

- కొత్తగా అవసరం: 4,678
- నిర్మాణ స్థలం: 6.6 కోట్ల చదరపు అడుగులు

#### ఉద్యానవనాలు

- కొత్తగా 15,350 హెక్టార్లలో ఉద్యానవనాలు అభివృద్ధి చేయాలి
- పశ్చిమ, తూర్పు హైదరాబాద్‌తో పాటు మధ్య నగరంలో మరిన్ని పార్కులు కావాలి

#### సాంస్కృతిక కేంద్రాలు

- అవసరం: 13
- నిర్మాణ స్థలం: 2.1 కోట్ల చదరపు అడుగులు
- సదస్సులు, సమావేశాలు, వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఉండాలి




గురువారం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలుపుతున్న జూనియర్ వైద్యులు

# జూడాల ఆమరణ దీక్ష

## ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన

- అత్యవసర సేవలూ బహిష్కరణ • నేడు భవిష్యత్ కార్యాచరణ వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) బిల్లును రాజ్యసభలోనూ ఆమోదించడంతో జూనియర్ వైద్యులు ఆందోళనను ఉద్ధృతం చేశారు. బిల్లులోని అభ్యంతరకర అంశాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. గత మూడు రోజులుగా ఓపీ, ముందస్తు ఎంపిక చేసుకున్న శస్త్రచికిత్సలను బహిష్కరిస్తూ వచ్చిన జూడాలు అత్యవసర సేవల్లోనూ పాల్గొనేది లేదని తేల్చిచెప్పారు. ఉస్మానియా, గాంధీ, ఎంజీఎం ఆసుపత్రుల్లో గురువారం సాయంత్రం నుంచే అత్యవసర సేవలను బహిష్కరించారు. ...మిగతా 3లో

# ఉన్నావ్ కేసులు దిల్లీకి బదిలీ



- అత్యాచార బాధితురాలికి రూ.25లక్షల మధ్యంతర పరిహారం 6లో
- విచారణ 45 రోజుల్లో పూర్తి కావాలి • సుప్రీం కీలక ఉత్తర్వులు

## ఇదీ సంగతి!




# ఎందుకీ కరవులు.. ఏమిటా వరదలు?



- ఈ రెండూ తరచూ అనుభవాలే
- వేసవి ఉష్ణోగ్రతల పెరుగుదలతోనే పెను ప్రమాదం
- మనకు మరపు మరీ ఎక్కువ
- నీటి కొరత తగ్గించడానికి.. ప్రణాళికలేవి?
- దీర్ఘకాలిక సంసిద్ధత తక్షణ అవసరం
- 'ఈనాడు'తో ఐఐఎస్‌సీ శాస్త్రవేత్త గోవిందస్వామి బాల

ఓవైపు భారీ వరదలు.. మరోవైపు భయంకరమైన కరవు పరిస్థితులు. వేసవి వెళ్లిపోయినా ఆగని ఉక్కపోత, ఎక్కడా గట్టిగా నాలుగు చుక్కలు పడుతున్న దాఖలాలే ఉండటం లేదు. దుక్కి దున్నాలన్నా కష్టమే, విత్తు వేయాలన్నా నష్టమే. పట్టణం చూద్దామా.. తాగటానికి చుక్క నీరు గగనమై అల్లాడే పరిస్థితులు. ఎటుచూసినా ఎందుకింత వాతావరణ కలవరం? ఇటువంటి తీవ్ర పరిణామాలు ఎందుకు తలెత్తుతున్నాయి? ప్రభుత్వాల నుంచి సామాన్యుల వరకూ అందరినీ ఆందోళనకు గురి చేస్తున్న ఈ పరిస్థితులపై శాస్త్ర పరిశోధనా రంగం ఏమంటోంది? దీనిపై బెంగళూరులోని అఖిల భారత శాస్త్ర విజ్ఞానాల సంస్థ (ఐఐఎస్‌సీ)కు చెందిన 'సముద్ర, వాతావరణ శాస్త్ర అధ్యయన కేంద్రం' ప్రొఫెసర్ గోవిందస్వామి బాలతో ఈనాడు ప్రత్యేక ముఖాముఖి... 'ఇది మనకు కొత్తేం కాదు'.. 5లో



# ఈనాడు

## వినియోగదారు రాజయ్యేది ఎప్పుడు?

కాలదోషం పట్టిన పాత చట్టం స్థానే మోదీ ప్రభుత్వం రూపొందించిన వినియోగదారుల రక్షణ బిల్లు లోక్‌సభామోదం పొందింది. ముప్పై మూడేళ్లనాటి శాసనాన్ని పక్కకు నెట్టి దేశంలో వినియోగ హక్కులకు ఇతోధికంగా పట్టం కట్టేందుకు ఉద్దేశించిన ఈ బిల్లు చట్టమైన దరిమిలా- జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో వివాదాల పరిష్కార కమిషన్లు, ఫోరాలు కొలువుతీరతాయంటున్నారు. వాస్తవానికి నిరుడు జనవరిలో ప్రవేశపెట్టిన బిల్లు గత డిసెంబరులో లోక్‌సభ ఆమోదం పొందినా రాజ్యసభలో ముందడుగు పడక మురిగిపోయినందువల్ల, కొత్త బిల్లు తేవాల్సి వచ్చింది. వినియోగదారుల చట్టాన్ని సంస్కరించే యత్నాలు నాలుగేళ్లుగా సఫలం కాలేదు. ఆ కసరత్తులో ఈసారి లక్ష్యం సాధించి తీరతామన్న ధీమా కేంద్రమంత్రి రాంవిలాస్ పాసవాన్ మాటల్లో ఉట్టిపడుతోంది. ఏ ఒక్కరు ఫిర్యాదు చేసినా తక్షణం చర్యలు చేపట్టే నిమిత్తం జాతీయ స్థాయిలో వినియోగదారుల రక్షణ సంస్థ (సీసీపీఏ) ఏర్పాటుకు కొత్తబిల్లు వీలు కల్పిస్తోంది. సేవాలోపాలు లేదా వస్తువుల నాణ్యత లేమి కారణంగా వినియోగదారులకు హాని వాటిల్లినా, అనుచిత వాణిజ్య పోకడలవల్ల నష్టం సంభవించినా సీసీపీఏ విధిగా జోక్యం చేసుకుంటుందనడం వీనులవిందుగా ఉంది. 2015 లగాయతు దఫదఫాలుగా మార్పులు చేర్పులకు లోనైన వినియోగ హక్కుల రక్షణ బిల్లుకు తనవంతుగా పార్లమెంటరీ స్థాయీసంఘం కీలక సిఫార్సులు అందించింది. కనుకనే ఇ-కామర్స్, ఆన్‌లైన్ కొనుగోళ్లకూ నూతన బిల్లు పరిధి విస్తరించింది. గతంతో పోలిస్తే మెరుగైన ప్రతిపాదనలున్నప్పటికీ ఆహారంలో కల్తీ, విద్యాబోధనపరంగా లోటుపాట్లు, ఆరోగ్య సేవల్లో లోపాలకు సంబంధించి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూడాలన్న విపక్షం సూచనల విషయంలో యంత్రాంగం సానుకూలంగా స్పందించాల్సి ఉంది. కేంద్రం చెబుతున్నట్లు 'వినియోగదారులకు మరింత రక్షణ' ఒనగూడేదప్పుడే!

వస్తు సేవల విపణిలో ఏ వ్యక్తీ మోసపోయాననని చింతించే పరిస్థితి తలెత్తకుండా, నష్టపోయిన వారికి వకీళ్ల సాయం అవసరం లేకుండానే పరిహారం ఇప్పించే లక్ష్యంతో 1986నాటి వినియోగదారుల రక్షణ చట్టం రూపుదాల్చింది. వినియోగదారుల వేదికల ముందుకు వెళ్ళిన కేసులు మూడు నెలల గడువులో ఒక కొలిక్కి రావాల్సి ఉన్నా, రెండు మూడేళ్లయినా అతీగతీ లేని ఉదంతాలు దేశంలో లెక్కకు మిక్కిలి. జిల్లా, రాష్ట్ర వేదికల్లో వందలాది ఖాళీలు పేరుకుపోయిన పర్యవసానంగా పెండింగ్ కేసుల సంఖ్య పోనుపోను ఇంతలంతలవుతోంది. ఉత్తర్వుల అమలులో జాప్యాన్ని వైఫల్యాన్ని కోర్టు ధిక్కరణగా పరిగణించాలని రాష్ట్రాలకు కేంద్రమే సూచించినప్పటికీ, సాచివేత ధోరణుల పీడ విరగడ కాలేదు. యూపీలోని జిల్లా కమిషన్లలో రాజకీయ నియామకాల బాగోతాన్ని తూర్పారపట్టిన సర్వోన్నత న్యాయస్థానం, దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయి స్థితిగతులు ఆరా తీసేందుకే జస్టిస్ అరిజిత్ పసాయత్ కమిటీని కొలువుతీర్చింది. వినియోగదారుల వేదికల్లో అత్యధికం రోజుకు సుమారు రెండు గంటల పనికే పరిమితమవుతున్నాయన్న ఆ త్రిసభ్య సంఘం- నియామకాల్లో రాజకీయ జోక్యాన్ని, యూపీ హరియాణా వంటి రాష్ట్రాల్లో ముఠాల సంస్కృతిని తీవ్రంగా ఆక్షేపించింది. చాలాచోట్ల దస్త్రాలకు చెదలు పట్టిపోతున్నా, పట్టించుకునే నాథుడు లేడని సూటిగా తప్పుపట్టింది. ఇన్నేళ్ల తరవాతా దేశంలో వినియోగదారు రాజు కాలేకపోయాడన్నది, అరిజిత్ పసాయత్ కమిటీ నివేదిక సారాంశం. దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ కనీస వసతులు కొరవడ్డాయన్న కమిటీ నిర్ధారణ, వినియోగదారుల హక్కుల పరిరక్షణ పట్ల వ్యవస్థాగత అలసత్వాన్ని ఎలుగెత్తింది. ఇప్పుడు అన్ని జిల్లాల్లో రాష్ట్రాల్లో వినియోగదారుల వేదికల్ని పరిపుష్టీకరించి, మెరుగైన నష్టపరిహారం ఇప్పించేలా వాటిని శక్తిమంతం చేస్తామంటున్న కేంద్రం- కంతలన్నింటినీ వడివడిగా పూడ్చాలి!

గత మూడు దశాబ్దాల్లో విశ్వవ్యాప్తంగా వినియోగదారు అర్థతాత్పర్యాలు ఊహాతీతంగా మారిపోయాయి. చరవాణులు, ఇ-కామర్స్ ప్రవేశంతో వినిమయ సంస్కృతి రూపురేఖలు భారీగా పరివర్తన చెందాయి. ప్రస్తుతం భారత్‌లో అంతర్జాల వినియోగదారుల సంఖ్య సుమారు 49 కోట్లు. ఇది అమెరికా మొత్తం జనాభా కన్నా దాదాపు 16 కోట్లు ఎక్కువ. ప్రపంచంలోనే అత్యధిక యువజన రాశికి నెలవైన ఇండియాలో 2020నాటికి వినియోగదారులు చేసే ఖర్చు 3.6 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంతర్జాతీయ అధ్యయనాల అంచనా. ఈ విస్తృతికి అనుగుణంగా నాణ్యత లేమి, సేవా లోపాలపై ఫిర్యాదుల పరిష్కరణ వ్యవస్థా జవజీవాలు పుంజుకొని ఆధునికతను సంతరించుకోవాల్సిందే. సాధారణ లావాదేవీలతోపాటు అంతర్జాలం, టెలీషాపింగ్, మల్టీలెవెల్ మార్కెటింగ్‌ల ద్వారా కొనుగోళ్లకూ నూతన శాసనాన్ని వర్తింపజేయాలంటే తదనుగుణంగా పటిష్ఠ యంత్రాంగాన్ని అవతరింపజేయాలి! వినియోగదారుల రక్షణ చట్టం పరిధిలోకి వచ్చే వైద్య సేవల్ని సమగ్రంగా నిర్వచిస్తూ సర్వోన్నత న్యాయస్థానం 1995 నవంబరులోనే విశిష్ట తీర్పు వెలువరించింది. వైద్యులపై వచ్చే ఫిర్యాదుల లోతుపాతుల విచారణకు సాంకేతిక అంశాల పరిజ్ఞానం కలిగినవారితో ఫోరాల్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వాల అలసత్వం, దేశం నలుమూలలా అసంఖ్యాక బాధితుల్ని కుంగదీస్తోంది. రోగులూ వినియోగదారులేనన్న సుప్రీంకోర్టు స్పష్టీకరణ తాలూకు మానవీయ స్ఫూర్తి ప్రస్తుత బిల్లులో ప్రతిఫలించి ఉంటే- అది ఎన్నదగ్గ సంస్కరణగా ఎల్లకాలం నిలిచిపోయేది. శాసన నిర్మాణం ఒకెత్తు; కార్యాచరణ ఎక్కడా గాడి తప్పకుండా తూనికలు కొలతల శాఖ మొదలు వినియోగదారుల ప్రయోజనాలతో ముడిపడిన అన్ని విభాగాల్లో పర్యవేక్షణాధికారుల ఖాళీల్ని ఎప్పటికప్పుడు భర్తీ చేయడం మరొకెత్తు. అందులో ప్రభుత్వాలు నెగ్గితేనే, దేశీయంగా వినియోగ హక్కులకు న్యాయం జరిగినట్లు!

# మానవ తప్పు... మనుగడకు ముప్పు

## భూక్షయం నివారణపై నేటి నుంచి సదస్సు

పూర్వం రుతు పవనాల్లో సహజంగా వచ్చిన తీవ్ర వ్యత్యాసాల వల్ల సుదీర్ఘ దుర్భిక్షం నెలకొని సింధు నాగరికత అంతరించిపోయిందని పరిశోధకులు నిర్ధారించారు. నేడు మానవ కార్యకలాపాలు ప్రకృతి ప్రకోపానికి హేతువై ప్రపంచ నాగరికతకే చేటు తెచ్చేట్లున్నాయి. ఆధునిక మానవుడు కాలుష్యాన్ని విరజిమ్ముతూ భూతాపానికి, తద్వారా వర్షపాతంలో వైపరీత్యాలకు కారణమవుతున్నాడు. పెరిగిన జనాభా అవసరాలు తీర్చడానికి అడవులు నరికివేయడం ముమ్మరమైంది. పశువులు, మేకలు, గొర్రెల మేత కోసం పచ్చిక బీళ్లను హరించివేయడం, సాగు భూముల్లో ఎడతెరిపి లేని వ్యవసాయం, నీటి దుబారా మూలంగా భూసారం క్షయమవుతోంది. పలు ప్రాంతాల్లో దీర్ఘకాల అనావృష్టి పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ విపరిణామాల మూలంగా భూగోళంపై 23 శాతం, భారత్‌లో 30 శాతం భూములు వేగంగా క్షయానికి లోనవుతున్నాయి. ఏటా 1.2 కోట్ల హెక్టార్ల సారవంతమైన భూములను కోల్పోతున్నామని ఐక్యరాజ్య సమితి ఎడారీకరణ నిరోధ సంస్థ (యు.ఎన్.సి.సి.డి.) అంచనా. ఈ భూములకు రెండు కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను అందించే సత్తా ఉంది. ప్రపంచమంతటా నిమిషానికి 23 హెక్టార్ల భూమిని కోల్పోతున్నామని, రోజూ భూ క్షయం వల్ల మానవాళికి 130 కోట్ల డాలర్ల మేర నష్టం వాటిల్లుతోందని యు.ఎన్.సి.సి.డి. కార్యనిర్వాహక కార్యదర్శి ఇబ్రహీం థియా వెల్లడించారు. పెరుగుతున్న జనాభా కోసం ఈ శతాబ్ది మధ్యనాటికి రెట్టింపు ఆహార ధాన్యాలు పండించాల్సి ఉండగా, ప్రపంచంలో నాలుగో వంతు భూమి ఇప్పటికే వ్యవసాయ యోగ్యం కాకుండా పోవడం ఆందోళనకరం. ప్రపంచంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు మొదలైనప్పటి నుంచి 200 కోట్ల హెక్టార్ల సారవంతమైన భూమిని కోల్పోయాం. ఇప్పటికే 169 దేశాలు ఎడారీకరణ బారిన పడుతున్నామని యు.ఎన్.సి.సి.డి.కి మొరపెట్టుకున్నాయి. భూ క్షయాన్ని అడ్డుకొని భూ పునరుజ్జీవనం చేపట్టే మార్గాల గురించి చర్చించడానికి దేశ రాజధాని నగరం దిల్లీ సమీపంలోని గ్రేటర్ నొయిడాలో ఈ నెల 2-13 తేదీల మధ్య యు.ఎన్.సి.సి.డి. ఆధ్వర్యంలో కాప్-14 (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) సమావేశం జరగనుంది. ఇందులో 195 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. వచ్చే ఇరవై ముప్పై ఏళ్లలో వాతావరణ మార్పులను అరికట్టడానికి కలిసికట్టుగా కృషి చేసే విషయమై వారు లోతుగా చర్చించనున్నారు.

### ప్రమాదంలో జన జీవనం

దిల్లీ కాప్-14 సభకు ప్రాధాన్యం ఉంది. ఐరాస ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ), అభివృద్ధి సంస్థ (యు.ఎన్.డి.పి.), పర్యావరణ సంరక్షణ సంస్థ (యు.ఎన్.ఇ.పి.)లు ఇందులో పాల్గొంటున్నాయి. ఈ సంస్థలు యు.ఎన్.సి.సి.డి. కన్నా ఎంతో ప్రముఖమైనవి, వాటి కార్యాచరణ పరిధి కూడా విస్తృతమైనది. ఐరాస ప్రకటించిన జీవావరణ పునరుద్ధరణ దశాబ్ది (2021-2030) ప్రారంభమయ్యే ముందు జరిగే చిట్టచివరి కాప్ సభ కాబట్టి, దిల్లీ కాప్-14 సమావేశానికి అమిత ప్రాధాన్యం ఏర్పడింది. భూ, సముద్ర క్షయం వల్ల దాదాపు 320 కోట్లమంది జీవనం దెబ్బతింటోంది. భూసారం క్షీణించిన భూముల్లో ఆరోవంతును, అంటే 35 కోట్ల హెక్టార్లను 2030లోగా పునరుజ్జీవింపజేస్తే 13 నుంచి 26 గిగాటన్నుల హరిత గృహ వాయు ఉద్గారాలను నివారించవచ్చు. పర్యావరణ పునరుద్ధరణ సేవల ద్వారా సుమారు తొమ్మిది లక్షల కోట్ల డాలర్ల ప్రతిఫలం పొందవచ్చని అంచనా.

మానవ కార్యకలాపాల వల్ల, కొన్ని ప్రాకృతిక కారణాల వల్ల క్షయమవుతున్న భూమికి ప్రత్యామ్నాయంగా వేరే చోట భూములను పునరుజ్జీవింపజేసే కృషికి 122 దేశాలు నిబద్ధత ప్రకటించాయి. భారత్ కూడా 2020 కల్లా 1.3 కోట్ల హెక్టార్ల భూమిని, 2030కల్లా అదనంగా 80 లక్షల హెక్టార్లను పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చింది. తదనుగుణంగా హరియాణా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, నాగాలాండ్, కర్ణాటక రాష్ట్రాలలో పలచబడిన అడవుల పునరుద్ధరణ చేపట్టింది. దేశ విస్తీర్ణం 32.87 కోట్ల హెక్టార్లు; అందులో 9.64 కోట్ల హెక్టార్లకు ఎడారీకరణ ముప్పు ముంచుకొస్తోంది. గడచిన దశాబ్ది కాలంలో దేశంలోని 26 రాష్ట్రాల్లో ఎడారీకరణ విస్తరించిందని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్ మెంట్ (సీఎస్ఈ) 2017 నివేదిక వెల్లడించింది. రాజస్థాన్, దిల్లీ, గోవా, మహారాష్ట్ర, ఝార్ఖండ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో సుమారు 40 నుంచి 70 శాతం భూమి ఎడారీకరణకు లోనవుతోంది. వర్షాల్లో భూమి కోత దాదాపు 11 శాతం ఎడారీకరణకు కారణమవుతోంది. ఈదురు గాలుల వల్ల 5.55 శాతం, మానవ ఆవాసాల వల్ల 0.69 శాతం, వృక్ష సంపద క్షయం వల్ల 8.91 శాతం, లవణీయత వల్ల 1.12 శాతం ఎడారీకరణ సంభవిస్తోందని సీఎస్ఈ అధ్యయనం వివరించింది. దీనివల్ల వ్యవసాయ ఉత్పత్తి తగ్గి స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 2.5 శాతం దాకా కోత పడుతోంది.

ఎడారీకరణను అడ్డుకోవడానికి చైనా 1960ల నుంచే భూపునరుద్ధరణ పథకాలను సమర్థంగా అమలు చేస్తోంది. మహా హరిత కుడ్యం ప్రాజెక్టు కింద 6,800 కోట్ల మొక్కలను పెంచి ఎడారి విస్తరణను విజయవంతంగా నిలువరించింది. కోతతో దెబ్బతిన్న 4.5 కోట్ల హెక్టార్ల భూమిని పునరుద్ధరించింది. భూక్షయానికి గురైన భూమిలో 2.92 కోట్ల హెక్టార్లలో అడవులు పెంచింది. 2050లో ఈ ప్రాజెక్టు పూర్తయ్యాక ఎడారిని నిలువరిస్తూ 4,500 కిలోమీటర్ల పొడవునా వృక్ష కుడ్యం ఏర్పడుతుంది. భూసారం క్షీణించిన భూముల పునరుద్ధరణలో ప్రైవేటు రంగాన్నీ భాగస్వామిని చేసి బీజింగ్ ఘన విజయం సాధించింది. అలీబాబా గ్రూపులో భాగమైన యాంట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రవేశపెట్టిన యాంట్ ఫారెస్ట్ యాప్ కర్బన ఉద్గారాలను తగ్గించి, భూపునరుద్ధరణకు తోడ్పడేలా పట్టణ ప్రజలను ప్రోత్సహించింది. నగరవాసులు ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లిస్తే కాగితం రసీదుల అవసరం ఉండదు. కాగితం తయారీ కోసం చెట్లను కొట్టివేయాల్సిన అగత్యం ఏర్పడదు. కార్యాలయాలకు, దుకాణాలకు, పాఠశాలలకు నడచివెళ్లినా, ప్రభుత్వ రవాణా సాధనాలైన బస్సులు, రైళ్లు ఎక్కినా కర్బన ఉద్గారాలను చాలా వరకు తగ్గించవచ్చు. పౌరులు ఇటువంటి పర్యావరణ హితకరమైన పనులు చేసినప్పుడల్లా వారికి వర్చువల్ గ్రీన్ ఎనర్జీ పాయింట్లు లభిస్తాయి. నిర్ణీత పాయింట్లు లభించాక వాటిని గోబీ ఎడారిలో మొక్కలు నాటడానికి వెచ్చిస్తారు. అందుకయ్యే ఖర్చును యాంట్ ఫైనాన్షియల్ చెల్లిస్తుంది. 2016లో ప్రారంభమైన యాంట్ ఫారెస్ట్ యాప్ కింద సుమారు 50 కోట్లమంది వినియోగదారుల గ్రీన్ ఎనర్జీ పాయింట్లతో 93 కోట్ల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో 10 కోట్ల మొక్కలు నాటారు. తమ పాయింట్లతో నాటిన మొక్కల ఎదుగుదలను వినియోగదారులు ఉపగ్రహాల ద్వారా, డ్రోన్ల ద్వారా వారు ఎప్పటికప్పుడు పరిశీలించవచ్చు. ఈ విధంగా ఆధునిక సాంకేతికత ఎడారీకరణను అడ్డుకోవడానికి అమోఘ సాధనంగా ఉపకరిస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా 2030కల్లా ఎడారీకరణను అడ్డుకొని, భూపునరుజ్జీవనం సాధించాలని ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి (ఎస్.డి.జి.) లక్ష్యం నిర్దేశిస్తోంది. వాతావరణ మార్పులను నిలువరించడం, జీవవైవిధ్య సంరక్షణ, ఆహార, జల భద్రత, ప్రకృతి ఉత్పాతాల నివారణ, పేదరికాన్ని తగ్గించడం వంటి ఇతర ఎస్.డి.జి. లక్ష్యాలను సాధించాలంటే ఎడారి విస్తరణను అడ్డుకొని భూసారాన్ని తప్పనిసరిగా కాపాడాల్సిందే. దీనివల్ల వ్యవసాయోత్పత్తి పెరిగి ఆకలిపై పోరులో విజయం సాధించవచ్చు. గడచిన యాభై సంవత్సరాలలో ప్రపంచంలో చెలరేగిన సంఘర్షణల్లో 40 శాతం- భూమి, నీరు, ఖనిజ సంపద, అడవుల వంటి ప్రాకృతిక వనరుల కోసం పోటీ వల్ల సంభవించినవే.

### ఏకాభిప్రాయ సాధన యత్నం

మరో దశాబ్ది కాలంలో జీవావరణ పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలు, భూపునరుజ్జీవన యత్నాల్లో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే విషయంపైనా దిల్లీ కాప్ 14 సదస్సు చర్చించనుంది. చైనాలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం సత్ఫలితాలను ఇచ్చినా, ఇతర దేశాల్లో దీనిపై భేదాభిప్రాయాలు తలెత్తవచ్చు. క్షయమైన భూమిని పునరుద్ధరించే ప్రైవేటు సంస్థలకు, ఆ భూవినియోగంపై కనీసం 50-60 ఏళ్ల పాటు హక్కు కల్పించి, ఆపైన ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్న ప్రతిపాదన సదస్సులో చర్చకు రానుంది. భూపునరుద్ధరణపై ఒక డాలరు ఖర్చు పెడితే అయిదు డాలర్ల ప్రతిఫలం వస్తుందని యు.ఎన్.సి.సి.డి. కార్యనిర్వాహక కార్యదర్శి ఇబ్రహీం థియా చెబుతున్నారు. వాతావరణ మార్పుల వల్ల పదేపదే విరుచుకుపడుతున్న అనావృష్టి పరిస్థితులను ఎదుర్కొనే విషయంపైనా సదస్సు చర్చించనుంది. ఎడారీకరణ నిరోధ కార్యక్రమాలను దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాల్లో అంతర్భాగం చేయాలని యు.ఎన్.సి.సి.డి. ప్రతిపాదిస్తోంది. దిల్లీ సదస్సు ఈ లక్ష్య సాధన మార్గాలను ఖరారు చేయడం ఎంతైనా అవసరం!

- వరప్రసాద్

### ఎడారీకరణ తీరుతెన్నులు

భారత అంతరిక్ష, వ్యవసాయ, భూసార శాస్త్రవేత్తలు గతేడాది నిర్వహించిన అధ్యయనం- కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడారీకరణ బారిన పడుతున్నాయని హెచ్చరించింది. కర్ణాటకలో 36.24 శాతం, తెలంగాణలో 31.40 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 14.35 శాతం భూమి ఎడారీకరణకు లోనవుతున్నట్లు తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ఎడారీకరణ రేటు 0.52 శాతం తగ్గడం శుభపరిణామమే కానీ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలలో ఎడారీకరణ రేటు వరసగా 0.19 శాతం, 0.05 శాతం చొప్పున పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో వృక్షసంపద హరించుకుపోవడం, నీటి కోత, నీరు నిలిచిపోవడం ఎడారీకరణకు ప్రధాన కారణాలు. కర్ణాటకలో నీటికోత, లవణీయత, వృక్ష సంపద క్షయం వల్ల ఎడారీకరణ సంభవిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో గనుల తవ్వకం, అతిగా వంట చెరకు వినియోగం, కార్చిచ్చు, అడవుల నరికివేత ఎడారీకరణకు దారితీస్తున్నాయి. అనంతపురం, కర్నూలు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో భూక్షయం ఎక్కువగా ఉంది.




# విలువల హననం

భారత రాజకీయాలను అవకాశవాద చెద పట్టి గుల్లబారుస్తోంది. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సంప్రదాయాలు దేశంలో తరచూ అపహాస్యానికి గురవుతున్నాయి. ప్రజా ప్రతినిధులను గుండుగుత్తగా కొనడం, అమ్మడం అనే దుస్సంస్కృతి కాలంతోపాటుగా రూపం మార్చుకుని కొనసాగుతోంది. ఫిరాయింపు నిరోధక చట్టం అమల్లోకిరాని కాలంలో ఒక పార్టీ నుంచి మరొక పార్టీలోకి యథేచ్ఛగా ప్రజాప్రతినిధుల గోడదూకుళ్లు సాగాయి.

చట్టంలోని లొసుగుల ఆసరాగా ఆ కార్యక్రమం నిర్నిరోధంగా కొనసాగుతోంది. చట్టం లోపాలమయంగా మారడంతో అది ఉన్నా ఉపయోగం లేనట్లుగా తయారైంది. ఫలితంగా రాజకీయ వ్యవస్థల మీద ప్రజా విశ్వాసం రోజురోజుకూ తరిగిపోతోంది.

కర్ణాటక రాజకీయ ముఖచిత్రం నెల రోజుల వ్యవధిలో పూర్తిగా మారిపోయింది. శాసనసభ్యుల రాజీనామాలు, వారిని ముంబయి హోటళ్లలో 'దాచి ఉంచడాలు', స్పీకర్‌పై ఒత్తిళ్లు, చివరకు ప్రభుత్వం పతనం కావడం అంతా ముందే నిర్దేశించిన నాటకంలా జరిగిపోయింది. దేశ రాజకీయాల్లో ఈ తరహా పరిణామాలు సర్వసాధారణంగా మారిపోయాయి. మూడింట రెండొంతులమంది సభ్యులు బయటికొస్తే వారిపై వేటువేయరాదన్న ఫిరాయింపు నిరోధక చట్టంలోని నిబంధనను ఉపయోగించుకొని దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధులు పార్టీలు మారుతున్న దాఖలాలున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఈ తరహా వలసలను పెద్దయెత్తున ప్రోత్సహించింది. విపక్ష శిబిరాలను కకావికలం చేసో, ఆశపెట్టో, భయపెట్టో ప్రజా ప్రతినిధులను గీత దాటించిన ఘనమైన చరిత్ర ఆ పార్టీ సొంతం. ఫిరాయింపులను ప్రోత్సహించి ఎన్నికైన ప్రభుత్వాలను కుప్పకూల్చడంలో కాంగ్రెస్ రికార్డులను బద్దలు కొట్టడం సాధ్యం కాకపోయినా- కొంతకాలంగా భాజపా సైతం ఇంచుమించు అదే పంథాలో సాగుతోంది. కర్ణాటకలో శాసనసభ్యుల రాజీనామాలు మొదలు యెడియూరప్ప ప్రభుత్వ ఏర్పాటు వరకూ విజయవంతమైన 'ఆపరేషన్ కమల్' ఇదే విషయాన్ని చెబుతోంది. వలసలను పురిగొల్పడం, వేర్పాటు బృంద సభ్యులకు విలాస హోటళ్లలో వసతులు కల్పించడం, గవర్నర్‌ను ప్రభావితం చేసి అనుకూల ఆదేశాలు ఇప్పించుకోవడం వంటివన్నీ అధికారాన్ని దక్కించుకొనే క్రమంలో ఏ స్థాయికైనా వెళ్ళేందుకు భాజపా వెనకాడలేదన్నది కాదనలేని సత్యం. మధ్యప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బంగలలో కొంతకాలంగా ప్రజా ప్రతినిధుల పార్టీ మార్పిళ్లు జోరుగా సాగుతున్నాయి. కేంద్రంలో అధికారం


కర్ణాటక అసమ్మతి ఎమ్మెల్యేలు (పాతచిత్రం)

### ఫిరాయింపులకు ప్రోత్సాహం

తన చేతిలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ- విపక్ష పాలిత రాష్ట్రాల్లో రాకీయ సమీకరణలను తలకిందులు చేసిన ఉదాహరణలు చరిత్రనిండా పోగుబడి ఉన్నాయి.

అయిదేళ్ల క్రితం 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో యూపీఏ-2 అవినీతి పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఒక్కతాటిపైకి వచ్చి స్పందించారు. కాంగ్రెస్ పాలన పట్ల భ్రమలు తొలగిపోవడంతో నాడు ప్రజా తీర్పు ఏకపక్షంగా వచ్చింది. తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని భాజపా విజయకేతనం ఎగరవేయడానికి మరో ప్రత్యామ్నాయమేదీ ప్రజావళికి కనుచూపు మేరలో కనిపించకపోవడమే కారణం. గడచిన అయిదేళ్ల అనుభవాలను విశ్లేషిస్తే- రాజకీయావసరాల మేరకు వ్యవస్థలను ఉపయోగించుకోవడంలో భాజపా తీరు కాంగ్రెస్‌కు భిన్నంగా ఏమీ లేదన్న అభిప్రాయమే తేటపడుతోంది. రాజ్యాంగ వ్యవస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తులు తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా పనిచేయడం లేదనుకుంటే వారిని నిర్దాక్షిణ్యంగా మరో చోటికి మార్చేయడమో లేక వారిపై వేటు వేయడమో గడచిన కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలే. కాంగ్రెస్, భాజపాలు సిద్ధాంతపరంగా రెండు భిన్నమైన భావజాలాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈ పార్టీలు బలంగా నమ్మిన రాజకీయ సిద్ధాంతాలను మినహాయిస్తే- కార్యాచరణలో, ప్రాథమ్యాల విషయంలో వాటి మధ్య పెద్ద తేడా కనిపించడం లేదు. కాంగ్రెస్ ఒకరకంగా కులాల విభజనపై ఆధారపడితే, భాజపా మతోద్వేగాల ఆధారంగా ప్రస్థానిస్తోంది. ఒకప్పుడు ఫిరాయింపులను భాజపా వ్యతిరేకించింది. ప్రజా ప్రతినిధులను కొనడం, అమ్మడం తరహా అవ్యవస్థను బలంగా నిరసించింది. కాంగ్రెస్ సారథ్యంలో సాగిన విలువల హననాన్ని ఎత్తిచూపి విలక్షణ శైలిని ప్రదర్శించింది. ఒకప్పుడు తాను విమర్శించిన విధానాలనే ఇప్పుడు ఆ పార్టీ నెత్తికెత్తుకుంటున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. కర్ణాటకతోపాటు మరికొన్ని రాష్ట్రాల్లో జరిగిన పరిణామాలు ఇందుకు నిదర్శనం. వేర్పాట్లను ప్రోత్సహించి, పార్టీలను చీల్చి, ప్రభుత్వాలను కూల్చడం అన్నది ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. ఒకప్పుడు ఇతర పార్టీలనుంచి సభ్యులను స్వీకరించడానికి ఇచ్చగించని వారు- ఇప్పుడు యథేచ్ఛగా ఆ పని చేస్తున్నారు. లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఎలాంటి మార్గాలను అనుసరించినా పరవాలేదన్న ధోరణిలో ఉన్నారా అన్న అనుమానాలకు ఆస్కారం కలుగుతుంది!

- సత్యపాల్ మేనన్

# ఈనాడు లేఖలు

### అన్ని ఆటలను ప్రోత్సహించాలి

గతంతో పోలిస్తే దేశ క్రీడారంగం ఎంతో వృద్ధి సాధించింది. కానీ, ఈ వృద్ధి అన్ని ఆటల్లో కనిపించడంలేదు. క్రికెట్, బ్యాడ్మింటన్‌లకు లభిస్తున్న ప్రాచుర్యం మిగతా వాటికి దక్కడం లేదు. క్రికెటర్లు సంపాదనలో అగ్రశ్రేణిలో ఉంటే, మిగతా క్రీడాకారుల పరిస్థితి భిన్నంగా ఉంది. పరుగుల పోటీల్లో కొన్ని వారాల వ్యవధిలోనే అయిదు స్వర్ణాలు సాధించిన హిమదాస్ వంటి వారికి పెద్దగా ప్రచారం లేకపోవడం బాధాకరం. కబడ్డీకి పుట్టినిల్లయిన దేశంలో ఎన్నో పతకాలు సాధిస్తున్న కొందరు కబడ్డీ ఆటగాళ్ల ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. ప్రతిభ ఉన్నవారూ అణచివేతకు గురవుతున్నారు. ఒక్క క్రికెటే కాకుండా అన్ని క్రీడలనూ ప్రోత్సహించే సంస్కృతి రావాలి. పైరవీలకు తావివ్వకుండా ప్రతిభావంతులను గుర్తించి, శిక్షణ ఇస్తే ఇతర క్రీడల్లోనూ ఆటగాళ్లు రాణిస్తారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై భారత్ కీర్తి పతాక రెపరెపలాడుతుంది.

- కాసాని కుమారస్వామి, బండరామారం, సూర్యాపేట జిల్లా

### టెట్ ప్రకటనకు నిరీక్షణ

రాష్ట్రంలో 2017 జులై 23 తరవాత ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించలేదు. దీని వల్ల అభ్యర్థులు గురుకుల, నవోదయ, ఉద్యోగాలకు దూరమవుతున్నారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) నిబంధనల ప్రకారం ఆరు నెలలకోసారి టెట్ పరీక్ష నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికోసారి మాత్రమే నిర్వహిస్తామని ప్రకటించింది. కానీ, గత రెండేళ్లుగా నోటిఫికేషన్ వెలువరించలేదు. రాష్ట్రంలో డీఎడ్, బీఎడ్ అభ్యర్థులు ఎంతో ఆశతో ఈ పరీక్ష కోసం నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వం ఈ దిశగా దృష్టి సారించాలి.

- రావుల రామ్మోహన్‌రెడ్డి, వరంగల్

## జీవితం అంటే...

జీవితంలో నిజంగా మనం జీవిస్తున్నామా? ఇది అంతుచిక్కని ప్రశ్న. వ్యథలతో, బాధలతో, అసంతృప్తులతో, నిరాశా నిస్పృహలతో జీవితమంతా గడిచిపోయింది. వెనక్కి తిరిగి చూసుకుంటే చివరకు మిగిలేది ఏమిటి? అనంతమైన పశ్చాత్తాపం కళ్ల ముందు సాకారమవుతుంది. దేవుడిచ్చిన బహుమానమైన ఈ జీవితం ఇలా నిష్ఫలంగా ముగిసిపోతుందనే చింతన చరమాంకంలో వేధిస్తుంది. అందుకే ముందే మేల్కోవాలి. జీవితాన్ని సార్థకం చేసుకోవాలి.

శాశ్వతంకాని దేహం మీద మమత్వాన్ని వదిలిపెట్టి శాశ్వతుడైన పరబ్రహ్మను భజించమని జగద్గురువు ఆదిశంకరులు మహోపదేశం చేశారు. అవిద్య, రాగ ద్వేషాలు, జీవితంపట్ల నిర్లక్ష్యం, మానవీయత లేకపోవడం, జడత్వం- వీటిని పంచ మహాదుఃఖాలుగా పతంజలి మహర్షి అభివర్ణించారు. జీవితమంటే చావు వచ్చేంతవరకు కొనసాగించే పయనం ఎంత మాత్రమూ కాదు. 'మృత్యువు నిన్ను నీడలా ఎల్లప్పుడూ అనుసరిస్తుంది. అది నిన్ను అక్కున చేర్చుకోకముందే, దాన్ని జయించాలి. మరణించే నువ్వు జీవించాలి' అని ఉపనిషత్తులు ప్రబోధించాయి. అన్ని దుఃఖాలకంటే మరణ దుఃఖం అతి భయంకరమైనది. మరణ దుఃఖాన్ని, మృత్యుభీతిని అధిగమించడం ఎలా? పరమాత్ముడికి ప్రియమైన రీతిలో మనం జీవన సంవిధానాన్ని అవలంబించడం ద్వారా మృత్యువునైనా ప్రియమైన మిత్రుడిగా మార్చుకోవచ్చు. నిష్కామ భావంతో కర్మాచరణ చేస్తూ, ధర్మపథంలో పయనించడం ద్వారా, చింతనామృతాన్ని నిరంతరం ఆస్వాదించడం ద్వారా జీవన మార్గాన్ని సుగమం చేసుకోవచ్చు. మాననీయమైన మానవీయ విలువలతో కూడిన జీవితాన్ని గడిపినవారే చిరంజీవులు. అలాంటివారే అసలైన కీర్తిశేషులు!

మనిషి తన జీవితాన్ని ధర్మానికి అనుగుణంగా మలచుకుంటే మరణ భయం నుంచి బయటపడవచ్చు. తన కోసం, సమాజం కోసం, దైవం కోసం ఎలాంటి కర్తవ్యాల్ని ఆచరించి తరించాలో తెలుసుకుని మసలుకోవచ్చు. తనను తాను తెలుసుకోలేని వాడు సామాన్యుడు. ఆ జ్ఞానాన్ని పొందినవాడు మాన్యుడు. సమస్త ప్రాణులపట్ల అనురక్తిని ప్రదర్శిస్తూ, సర్వభూతాల పట్ల మిత్రత్వాన్ని కలిగి ఉంటూ, సకల జనుల పట్ల దయాభావాన్ని ప్రకటిస్తూ, అహంకార రహితులై, సుఖ దుఃఖాల్లో సమభావం కలవారే తనకు ప్రియమైనవారని భగవద్గీతలో శ్రీకృష్ణుడు స్పష్టం చేశాడు. క్షమ, నిగ్రహం, ప్రేమ, సత్యసంధత, రుజువర్తన, వినయం, భూతదయ, సేవాతత్పరత ఈ అష్టసూత్రాల్ని జీవితానికి అనుసంధానించుకోవడం ద్వారా లోకాన్ని వశం చేసుకోవచ్చని భాగవతం ప్రతిపాదించింది.



అంతర్యామి

జీవన రథానికి ఇంధనం ఆత్మవిశ్వాసం. 'బతుకు అనేది మెతుకుల కోసం పోరాటం కాదు. బతుకు గతుకుల మయం కాకూడదు. బతుకు అతుకుల బొంతగా కనిపించకూడదు. ఈ బతుకు దయగల భగవంతుడిచ్చిన అపురూప అవకాశం. దాన్ని అందిపుచ్చుకో. చరితార్థుడిగా మిగిలిపో!'- ఓ సూఫీ కవిత వెల్లడించిన జీవన సత్యమిది. జీవితం పట్ల భయం ఉండకూడదు. భక్తి ఉండాలి. శేష ప్రశ్నగా మిగిలే భవిష్యత్ జీవితంపట్ల వర్తమానంలో ఆందోళన అనవసరం. ధీరచిత్తంతో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సదా సమాయత్తంగా ఉండాలి. ఇదే ఉదాత్త చరితుల ఉత్తమలక్షణం. ధైర్యం, నిర్భయత్వమనేవి ఆత్మజ్ఞానంతోనే సిద్ధిస్తాయి. సర్వశుభంకరమైన ధర్మకర్మల్ని ఆచరిస్తూ కర్మసాక్షి అయిన భగవంతుడు మనల్ని గమనిస్తున్నాడనే ఎరుకను కలిగిఉండాలి. తరతరాలుగా అనుసరిస్తున్న ఆధ్యాత్మిక జీవన సంవిధానాన్ని పాటించాలి. నైతికశీల సంపత్తితో వేద విహితమైన విధివిధానాలతో జీవన సంగీతపు మధురిమల్ని ఆస్వాదించాలి. జీవితనౌకను వెలుగు తీరానికి చేర్చాలంటే ముందు అంతర్వీక్షణతో మనలో కాంతిని నింపుకోవాలి. హృదయాలయంలో జ్ఞానజ్యోతుల్ని ప్రజ్వలింపజేసుకోవాలి!

- డాక్టర్ కావూరి రాజేశ్ పటేల్



అనగనగా ఓ ఊరు..
పచ్చదనం దండిగా ఉన్న ప్రాంతం..
కాలక్రమంలో ఆ ఊరు పట్టణమైంది..
మహానగరమైంది..
ఆ తర్వాత రాష్ట్ర రాజధానిగా అవతరించింది..
ఇంకేముంది.. నగరీకరణ పుణ్యాన ఆ ఊరు
అందం పోయిందనుకుంటాం.. అక్కడ
పచ్చదనం కనుమరుగైందని భావిస్తాం. కానీ,
ఈ నగరంలో ఓ వనం వెలిసింది. దట్టమైన
అడవి పుట్టుకొచ్చింది. అందులోకి
పులులొచ్చాయి. ఎలుగులు వచ్చాయి.
సింహాలు వచ్చాయి. ఇప్పుడు వాటిని
చూసేందుకు పర్యాటకులూ వస్తున్నారు.. ఆ
సంగతులు తెలుసుకుందాం..

# మృగ నగరం

## చూద్దామా..

సాధారణంగా సఫారీ అనగానే ఎవరైనా ఎక్కడికి వెళ్తారు? దట్టమైన అడవుల్లోకి! కానీ, ఇప్పుడు మనం నగరం నడిబొడ్డున సఫారీ చేయబోతున్నాం. పులులు, సింహాలు, ఎలుగుబంట్లు, జింకలు, దుప్పులు ఇంకా ఎన్నో! అలాగని ఇది జంతు ప్రదర్శనశాల కాదు. సిసలైన, దట్టమైన అభయారణ్యం. ఓ రాష్ట్ర రాజధానిలో ఇది ఉందంటే సంభ్రమాశ్చర్యాలకు లోనవుతాం. మనం మాట్లాడుకుంటున్నది నయా రాయ్‌పూర్ గురించి. ఛత్తీస్‌గఢ్ రాజధాని నగరమిది. జనారణ్యం మధ్యలో 800 ఎకరాల్లో విస్తరించిన అడవి పేరు 'నందన్‌వన్'. రాయ్‌పూర్‌కు 35 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఒకప్పుడు నగర శివారులో ఉండేదీ వనం. విస్తీర్ణమూ తక్కువే! ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత.. రాయ్‌పూర్ రాజధానిగా ఏర్పడిన తర్వాత.. ఈ ప్రాంతం నలుదిశలా అభివృద్ధి చెందింది. నయా రాయ్‌పూర్ రాజధాని శోభను సంతరించుకునే క్రమంలో ఖారున్ నదీ తీరంలోని నందన్‌వన్‌ని విస్తరించాలని భావించింది అక్కడి ప్రభుత్వం. అలా మానవ నిర్మిత అందాల వనం విస్తీర్ణం 800 ఎకరాలకు చేరింది. 2016లో ప్రారంభమైంది.

అడవి పెరిగితే మాత్రం.. అందులోకి వన్యమృగాలు రావాలని ఏముంది? ఒకప్పుడు మినీ జూగా ఉన్న నందన్‌వన్‌లోకి గాయపడిన, దారితప్పిన జంతువులను తీసుకొచ్చి ఉంచేవారు. ఇప్పుడక్కడో జంతులోకం కనిపిస్తుంది. ప్రత్యేకంగా జోన్లు ఏర్పాటు చేసి వన్యమృగాలు స్వేచ్ఛగా విహరించే ఏర్పాటు చేశారు. అనతికాలంలోనే పులులు, సింహాలు, ఇతర జంతువులతో అరుదైన జీవ వైవిధ్యాన్ని సంతరించుకుంది. ఈ అడవిని చూసేందుకు పర్యాటకుల రాక మొదలైంది. సెలబ్రిటీలు సైతం వచ్చి సేదతీరడం మొదలైంది. అప్పట్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఓ పులిని ఫొటో తీస్తున్న ఛాయాచిత్రం వైరల్ అయింది గుర్తుందా? అది నందన్‌వన్‌లోనిదే. వనంలో విహరించడానికి, జంతు ప్రపంచాన్ని చుట్టి రావడానికి నాలుగు రకాల సఫారీలు అందుబాటులోకి తెచ్చారు.

**సింహం ముందు బోనులో:** సాధారణంగా బోనులో ఉన్న సింహాన్ని చూడాలంటేనే కాస్త భయం కలుగుతుంది. అదే బోనులో ఉండి.. సింహాన్ని చూడాలంటే.. మన కళ్ల ముందు వనరాజు ఘనంగా విహరిస్తుంటే.. ఎలా ఉంటుందో ఊహించుకోండి. లయన్ సఫారీలో భాగంగా 50 ఎకరాల్లో విస్తరించిన సింహాల అడ్డాను చుట్టి రావొచ్చు. చిట్టి సింహాల సరదా ఆటలను చూడొచ్చు. పెద్ద సింహం దర్పాన్ని దర్శించవచ్చు. జూలు విదిల్చిన మృగరాజు హుందాతనాన్ని దగ్గరగా చూడొచ్చు.

**పులులను దగ్గరగా:** నందన్‌వన్‌లో అందరినీ ఆకర్షించేది టైగర్ సఫారీ. మృగాలు దాడి చేయకుండా ఇనుప జాలీలు ఏర్పాటు చేసిన బస్సులో సఫారీ ఉంటుంది. అయినా.. గంభీరంగా అడుగులు వేసే పులిని దగ్గరగా చూడాలంటే కాస్త ధైర్యం కావాలి. దట్టమైన అడవి మధ్యలో రాజసంగా కూర్చున్న పులి కంటపడగానే ఆశ్చర్యం కలుగుతుంది. అందులో నుంచి తేరుకోకముందే మరో పులి గాండ్రిస్తూ అటుగా వస్తుంది. ఇలా పులుల లోకంలో కాసేపు విహరించి మరపురాని జ్ఞాపకాలను తోడు తెచ్చుకోవచ్చు.



**ఎలుగుల చుట్టూ:** బేర్ సఫారీ నందన్‌వన్‌లో ప్రత్యేకం. ఐదు రకాలకు చెందిన ఎలుగులను ఇందులో చూడొచ్చు. యాభై ఎకరాల్లో విస్తరించి ఉన్న ఎలుగుబంట్ల జోన్‌లో బస్సులో విహరిస్తూ.. వాటి విన్యాసాలను చూడొచ్చు.



చేరుకునేదిలా: రాయ్‌పూర్ నుంచి 25 కి.మీ. దూరంలో ఉన్న నయా రాయ్‌పూర్ మధ్యలో ఉంటుంది నందన్‌వన్. సికింద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు రైళ్లున్నాయి. అక్కడి నుంచి బస్సులు, ట్యాక్సీల్లో నందన్‌వన్ చేరుకోవచ్చు.

● హైదరాబాద్ నుంచి రాయ్‌పూర్‌కు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు ఉన్నాయి.



సఫారీ ధర రూ.300 (ఏసీ బస్సు), రూ.200 (నాన్ ఏసీ బస్సు)

పిల్లలకు (6–12 ఏళ్లు) రూ.100 (ఏసీ బస్సు), రూ.50 (నాన్ ఏసీ బస్సు)

ఆరేళ్లలోపు చిన్నారులకు ఉచితం

● ఈ వనంలోనే బోటింగ్ సౌకర్యమూ ఉంది. 130 ఎకరాలు విస్తరించిన సరస్సులో విహారం అద్భుతంగా ఉంటుంది. వలస వచ్చిన పక్షుల సోయగాలనూ చూడొచ్చు.

● సఫారీ తర్వాత మొసళ్ల ఎన్‌క్లోజర్ సందర్శించవచ్చు. అడవిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేస్తున్నారు.

ఈటీవీ భారత్

### చుట్టుపక్కల

మనదేశంలో ప్రణాళిక బద్ధంగా నిర్మించిన నగరాల్లో రాయ్‌పూర్ ఒకటి. ఈ ఆధునిక పట్టణంలో పర్యాటక ఆకర్షణలు ఎన్నో ఉన్నాయి. వివేకానంద సరోవర్, గాంధీ ఉద్యానవనం, సెంట్రల్ పార్క్, దూదాధారీ ఆలయం తదితర ప్రాంతాలు నగర పరిసరాల్లోనే ఉంటాయి. ఛత్తీస్‌గఢ్ ఖజురహోగా పేరొందిన భోరందేవ్ ఆలయం.. రాయ్‌పూర్‌కు 135 కి.మీ. దూరంలో ఉంటుంది. అపురూప శిల్ప సంపద ఈ ఆలయం సొంతం.

**హరిణ ప్రపంచం:** ఈ వనంలో వందల సంఖ్యలో శాకాహార జంతువులు ఉన్నాయి. జింకలు, దుప్పులు, రకరకాల హరిణాలు వందల సంఖ్యలో విహరిస్తుంటే.. చూడటానికి రెండు కళ్లు సరిపోవు. రెండు కిలోమీటర్లు సాగే హెర్బివోర్ సఫారీలో వనజీవుల స్వేచ్ఛాజీవనాన్ని చూసి మురిసిపోకుండా ఉండలేం.

సఫారీ వివరాలకు
www.junglesafari.cg.nic.in
వెబ్‌సైట్ సందర్శించండి.



వారాంతంలో..

# సిక్కోలు కొండల్లో గాల్లో తేలిపోదాం

స్నేహితుల రోజు వస్తోంది. ఎక్కడికి వెళ్దామా అని ఆలోచిస్తున్నారా? దీనిపై ఓ కన్నేయండి. నచ్చితే చుట్టేసి రండి. అదో మన్య ప్రాంతం.. అక్కడ చూసేందుకు ఏముంటాయి అనుకుంటున్నారా. చూడటానికి కాదు.. చేయడానికీ చాలా ఉంటాయి.







శ్రీకాకుళంలోని సీతంపేట ఐటీడీఏ పరిధిలోని ఎన్టీఆర్ సాహస ఉద్యానవనం... చుట్టూ ఎత్తైన కొండలు.. పచ్చదనంతో నిండిన ప్రకృతి.. మధ్యలో జలరాశి సౌందర్యం.. ఇలా అందాలన్నీ కలబోసి వెళ్లేవారిని కట్టిపడేస్తుందీ ప్రాంతం. వయసుతో సంబంధం లేకుండా అందరినీ ఆకట్టుకునేలా దీనిని తీర్చిదిద్దారు.

లోపలికి అడుగుపెట్టగానే పిల్లల కోసం ఉండే ఆటలన్నీ ఓ వైపు ఉంటాయి. ప్రపంచాన్ని మరిచిపోయి చిచ్చర పిడుగులు అల్లరి చేస్తుంటారు. యువత కోసం ఎన్నో సాహస క్రీడలు ఉన్నాయి. స్కై సైకిల్, గైరో, బుల్ రైడ్, బంగీ రన్నింగ్, బంగీ ట్రంపోలిన్, జెయింట్ స్వింగ్, విలువిద్య, షూటింగ్, బోటింగ్, కయాకింగ్, రాఫ్టింగ్, కొరాకిల్, ఫ్యామిలీ బోట్, వాల్ క్లైంబింగ్, హ్యాంగింగ్ బ్రిడ్జి, బాల్‌పుల్, స్లైడింగ్ బౌన్స్, వాటర్ రోలర్ ఇలా ఎన్నో ఉన్నాయి. పిల్లలకు గుర్రపు స్వారీ ఉంది.

ఇవి కాకుండా దగ్గర్లోనే జలపాతాలు ఉన్నాయి. పార్కు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో మెట్టుగూడ జలపాతం ఉంది. ఆడి అలసిపోయి చల్లగా నీటి మధ్య ఉపశమనం పొందొచ్చు. మరికొంత దూరంలోనే సున్నపుగెడ్డ, మల్లి జలపాతాలున్నాయి.

– పి.కృష్ణ నిజాశ్రిత, శ్రీకాకుళం

చేరుకునేదిలా: శ్రీకాకుళం జిల్లా నుంచి సీతంపేట 53 కిలోమీటర్ల దూరంలో ఉంది. శ్రీకాకుళం పట్టణం నుంచి పాలకొండకు బస్సులో చేరుకోవచ్చు. అక్కడి నుంచి సీతంపేటకు 13 కిలోమీటర్ల దూరం ఉంటుంది. పాలకొండ నుంచి కొత్తూరు మార్గంలో సీతంపేటకు వెళ్లేందుకు ప్రతి అరగంటకు ఓ బస్సు ఉంటుంది.

బస: దీనిని ఒక రోజులో సందర్శించలేం అనుకుంటే పాలకొండలో వసతికి వెసులుబాటు ఉంటుంది. ముందురోజు వెళ్లి బస చేసి మరుసటి రోజు అంతా చూసి బయలుదేరవచ్చు.



# లంకాయానం సులువింక

అనుకుందే తడవుగా భారతీయులు ఇప్పుడు శ్రీలంకకు వెళ్లిపోవచ్చు. భారతీయ పర్యాటకులకు ఉచితంగా వీసా ఆన్ అరైవల్ అవకాశం కల్పిస్తూ శ్రీలంక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అంటే ఆ దేశంలోకి అడిగిన వెంటనే వీసా ఇస్తారన్నమాట. దీనిని ఇవాళ్టి నుంచే అమలు చేయనున్నారు. గతంలో లంకలో విహరించాలంటే.. పర్యాటక వీసా కోసం



ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. 20 నుంచి 40 డాలర్ల వరకు రుసుం చెల్లిస్తే గానీ ఈ-వీసా వచ్చేది కాదు. ఇటీవల ఉగ్రవాదుల దాడులు శ్రీలంక పర్యాటకంపై ప్రతికూల ప్రభావం చూపాయి. దీనిని సరిదిద్దే ఉద్దేశంతో సరికొత్త పర్యాటక విధానానికి శ్రీకారం చుట్టింది అక్కడి ప్రభుత్వం. భారతదేశం సహా 48 దేశాలకు వీసా ఆన్ అరైవల్ ఇస్తామని ప్రకటించింది. ఆన్‌లైన్‌లో ఉచితంగా ఈ-వీసా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. 30 రోజుల గడువుతో పర్యాటక వీసా ఆన్ అరైవల్ మంజూరు చేయనుంది. ఈ సదుపాయం ఆరునెలల పాటు అమల్లో ఉంటుందని లంక పర్యాటక శాఖ ప్రకటించింది. కాలపరిమితిని పొడిగించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపింది.

# ఇలాగైతే హాయి!

ఓ పూట పక్కనున్న ఊరుకు వెళ్తేనే ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాం. అలాంటిది విదేశీ విహారానికి వెళ్లినప్పుడు ఇంకెంత జాగ్రత్తగా ఉండాలో చెప్పాల్సిన పనిలేదు. టికెట్ బుకింగ్స్, బస ఏర్పాట్లు ముందస్తుగానే చేసుకుంటాం. కానీ, ప్రయాణం ఆహ్లాదంగా సాగాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి..



**తక్షణ సాయం:** విదేశాల్లో వైద్యం ఖరీదు చాలా ఎక్కువ. చిన్న జ్వరం వచ్చినా, పంటి నొప్పి ఇబ్బంది పెట్టినా.. వందల డాలర్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఈ సమస్యకు పరిష్కారం పర్యాటక బీమా. దీని సాయంతో ఎలాంటి వైద్య సేవలైనా ఉచితంగా పొందవచ్చు. ప్రమాదాల బారినపడితే.. కొండంత అండగా నిలబడుతుంది. తక్షణ వైద్యం అందడానికి సాయపడుతుంది. పర్యాటకుల మేలును దృష్టిలో ఉంచుకొని చాలా యూరప్ దేశాలు ప్రయాణ బీమాను తప్పనిసరి చేశాయి. ఇతర దేశాలూ ఇప్పుడిప్పుడే బీమా అడుగుతున్నాయి.



**కంగారు వద్దు:** విదేశీ పర్యటనల్లో పాస్‌పోర్ట్‌ను చాలా జాగ్రత్తగా ఉంచుకోవాలి. బస చేసిన గదిలో లాకర్‌లో భద్రపరుచుకోవాలి. వెంట ఉంచుకున్నా.. ఒకటికి రెండుసార్లు పరిశీలిస్తూ ఉండాలి. పాస్‌పోర్ట్ నకలు తీసిపెట్టుకోవాలి. స్కాన్ చేసి చరవాణిలో అందుబాటులో ఉంచుకుంటే అత్యవసర సమయాల్లో ఉపయోగపడుతుంది. పాస్‌పోర్ట్ పోయినప్పుడు కంగారు పడొద్దు. వెంటనే అక్కడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. దగ్గర్లోని భారతీయ రాయబార కార్యాలయానికి గానీ, ఆ దేశానికి చెందిన కాన్సులేట్‌కు గానీ వెళ్లి సంప్రదిస్తే.. అత్యవసర ధ్రువీకరణ పత్రం అందజేస్తారు. దాని సాయంతో స్వదేశానికి వచ్చేయొచ్చు.

**మీ చేతుల్లో పని:** విదేశాల్లో లావాదేవీలు క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా నిర్వహిస్తే మేలు. కార్డు ద్వారా డబ్బులు డ్రా చేస్తున్నప్పుడు ఏటీఎం సెంటర్‌లో పరిసరాలు గమనించండి. కార్డు ఉంచే స్లాట్ దగ్గర అనుమానంగా ఏదైనా వస్తువు గానీ, పరికరాలు గానీ ఉన్నట్టనిపిస్తే.. లావాదేవీ కొనసాగించకండి. కార్డు ద్వారా లావాదేవీలు నిర్వహించినా.. మన జాగ్రత్తలో మనం ఉండాలి. క్రెడిట్ కార్డు నగదు లావాదేవీల పరిమితిని ఆ బ్యాంకుకు సంబంధించిన యాప్ సాయంతో నియంత్రించుకోవచ్చు. లావాదేవీలు పూర్తయ్యాక.. కార్డును తాత్కాలికంగా బ్లాక్ చేసుకునే అవకాశమూ ఉంటుంది. మళ్లీ అవసరమైనప్పుడు అన్‌బ్లాక్ చేసుకోవచ్చు.

లెట్స్ గో



# చలో అండమాన్

వర్ష రుతువును ఆస్వాదించడానికి ఇండియన్ రైల్వే క్యాటరింగ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఆర్‌సీటీసీ) సరికొత్త ప్యాకేజీని ప్రకటించింది. 'అమేజింగ్ అండమాన్' పేరుతో అద్భుత లోకం పర్యటనకు ఆహ్వానం పలుకుతోంది. హైదరాబాద్ నుంచి విమాన ప్యాకేజీ నిర్వహిస్తోంది.

**ఎప్పుడు?:** సెప్టెంబరు 6, **ఎన్ని రోజులు?:** 5 రాత్రులు- 6 పగళ్లు

**ప్యాకేజీలో:** పోర్ట్‌బ్లెయిర్‌తో పాటు రోజ్, హావెలాక్, బరతంగ్ ద్వీపాలు చూపిస్తారు.

**ప్యాకేజీ ధర:** రూ.30,433 నుంచి రూ.45,500 (పెద్దలకు) రూ.26,124 నుంచి రూ.30,433 (2-11 సం॥లోపు పిల్లలకు)

వివరాలకు www.irctctourism.com వెబ్‌సైట్‌ని చూడండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు: 97774 40030, 97013 60647, 040-27702407

